# పరీక్ష

## ★ బొడ్డపాటి సూర్యనారాయణ మూర్తి ★

గంట మ్రోగింది ఖణేల్మని ....

అంతవరకూ తమలో తాము సంబరంగా కబుర్లు చెప్పుకుంటున్న అబ్బాయిలు, అమ్మాయిలు మంత్రం వేసినట్టు తమ సీట్లలో నిశ్శబ్దంగా కూర్చున్నారు. వాళ్ళంతా ప్రస్తుత పరీక్షార్థులు. కాని పౌరులు!

కుర్చీలోంచి నిదానంగా లేచారు మాస్టారు. క్వశ్చన్ పేపర్సు అన్సర్ షీట్సు - ఒక్కొక్కరికే పంపడం ప్రారంభించారు. ఒకటి.... రెండు .... అయిదు నిమిషాలు గడిచాయి. 'హమ్మయ్య' బరువు దిగినట్టుగా నిట్టూర్చారు మాస్టారు. 'కాసేపు విశ్రాంతి తీసుకోవచ్చు' గొణుగుకున్నారు మాస్టారు మనస్సులో.

నిజమే. విశ్రాంతి తీసుకోవచ్చు .... కొద్ది కాలంలో ఉద్యోగం నుండి. జీవితం నుండీ కూడా! మాస్టారి కళ్ళ ముందు ఏవో తెరలు కదిలాయి.

ఎంత ఉత్సాహంతో, ఎన్ని ఆశలతో తాను ఉపాధ్యాయ వృత్తి స్వీకరించాడు! ఆ ఉత్సాహం, ఆశయాలు ఏమయ్యాయి ఇవాళ? అవి ఈ క్షణం వరకూ సజీవంగానే వున్నాయి. తాను మటుకు....

ముప్పై సంవత్సరాల ఉద్యోగ జీవితం తర్వాత, తాను నమ్మిన ఆశయాలు కారణంగా తన హెడ్మాస్టరుకు, మానేజింగ్ కమిటీకి, ఊళ్ళోని చిన్నా పెద్దలకు, బలవద్విరోధిగా ఎదుగూ బొదుగూ లేని ఉద్యోగంలో, కోతలు పోగా మిగిలిన చాలీచాలని జీతపు రాళ్ళతో దారిద్ర్యంలో, వృద్ధాప్యపు చీకటిలో

లేమి, లేమి తనకు మిగిలేం మిగిల్చి....? తనవాళ్ళు... ఆకలిమంటల విషపు పుంతగా.... చిక్కుపడ్డ కళ్ళతో చూస్తారు.... ఎదురుగా. రెండో బెంచి చివర పేపర్లో తలదూర్చి.... విషయ స్మృతి దర్పణంలో మాస్టారికి కుటుంబమంతా కదిలింది!

దాదాపు ముప్పై ఏళ్ళుగా తనకు నీడగా, తన్ను నమ్ముకున్న జీవితంలో ఏ కోరికా తనను కోరని సహధర్మచారిణి, రెండేళ్ళ పైన రోగి జీవితంతోనే. మధ్యగా ముసలితనపు పుట్టిల్లుచేరిన పెద్ద కుమార్తె ఒకతె. పెళ్ళికి ఎదిగిన చిన్నకుమార్తె పెళ్ళీడు ప్రాయాలు చదువు నిరర్థకాలు మీద కూర్చున్న చిన్న వాళ్ళు తమ. కొడుకే కాళ్ళు కాయకున్న తన తల్లి ... కార్యాలయ తనవాలో వున్న తన ఇల్లూ ... ఏం కానున్నదో భవిష్యత్తు - అదే తెలియక కుమిలి పోతున్నాడు తను....

మాస్టారు గుండె చెదిరింది. తడబాటులో కళ్ళజోడు జారి, పగిలింది! వెంటనే కర్తవ్యం స్ఫురణకు వచ్చింది. ఆలోచనలు కట్టిపెట్టి, హాలంతా పరికించి చూశారు. చివరి బెంచీలో ఏవో గుసగుసలు .... బెదురు చూపులు .... అనుమానం బలంగా నిర్ధారించింది. కళ్ళు ఎర్రబడ్డాయి. కళ్ళు నిప్పు లయ్యాయి!

తన ఎదుటనే ఎంత ధైర్యం .... తొణకకుండా....గైడులు చించి తెచ్చుకున్న కాగితాలు చూసి. వ్రాసేస్తున్నాడు మురళి. కాడు .... మునసబే! ధైర్యానికేం కొదువ?! నోట్లతో ఓట్లుకొని, గూండాలతో గుండెల్లో

భయం పగిల్చి. ప్రజానాయకుడై, ప్రజాపాలకుడై, ప్రజాపీడకుడై, ప్రసిద్ధి కెక్కిన ఒకానొక మహనీయుని కుమార రత్నానికి ....!

"మాష్టారూ!" కత్తిలాంటి చూపు, మేఘం వంటి ఘర్జన!

బెల్ బాటమ్స్, మధ్యయుగాల బెల్ట్, వెడల్పాటి కాలరు, పాయింటెడ్ బూట్, హిప్పీ వేషం ధరించిన మదించిన మానవమృగందా మధురస్వరం!

అంధులూ, బధిరులే అయ్యారు మాష్టారు.

కాగితాల్ని లాగి గుప్పెట్లో బిగించారు. అంతా నిశ్శబ్దం. వెనుదిరిగారు మాష్టారు. ఎదురుగా చీఫ్! సైగతో పక్కకు పిలిచారు మాష్టార్ని.

"ఏమిటండీ మీ మొండితనం? మొదటే చెప్పాను కదా వాడి జోలికి పోవద్దని. మీరు స్లిప్పులు లాక్కున్నా, వాళ్ళ నాన్న మార్కులు కొని వాడిని పాసు చేయించగలడు. ఎటొచ్చీ మీకే ప్రశాంతంగా రిటయిరయే యోగం లేనట్టుంది." కసిగా నిష్క్రమణ.

మాష్టారికాళ్ళు కదులుతున్నాయి. మురళి చూపులు మాష్టారి వీపుని చురుక్కున కాల్చుతున్నాయి!.

చటుక్కున మాష్టారు రఘు సీటు దగ్గర ఆగిపోయారు.... రఘు ఆన్సర్ షీట్ వెక్కిరిస్తోంది. కలం కదలడంలేదు. ఎటో శూన్యంలోకి చూస్తున్నాడు. కళ్ళల్లో నీళ్ళు!

మాష్టారి ఆశల రంగుల స్వప్నం చెదిరిపోయింది.

గత వారం దినాలై రఘుకి తీవ్రమైన జ్వరం. మూడునెల్లయి జీతాలు లేవు, మందిప్పించ లేకపోయాడు తను. సరైన ఆహారం లేదు, చదువుకునేందుకు పుస్తకాలు కొనలేక పోయాడు. వాడు పరీక్ష ప్యాస్ కాలేక పోతే తప్పు వాడిదికాదు, తనది!.

హా! ఎంత దౌర్భాగ్య జీవితం తనది!

ఇప్పుడే ఇలా అయితే, తను రిటైరయినాక వాడింకేం చదవగలడు? పుస్తకాలు, జీతాలు, పరీక్ష ఫీజులు....వాడి భవిష్యత్ ఇక చీకటేనా? మాష్టారి కళ్ళంట నీళ్ళు తిరిగాయి. నిన్నటి వరకూ అన్ని పేపర్లూ బాగానే వ్రాశాడు. ఇదొక్కటీ దాటిపోతే ఎలా? తనేం చెయ్యగలడు? ఏమైనా సరే, రఘు పరీక్ష ప్యాసు కావాలి. తన ఆదర్శాలు తననీ దుస్థితి కీడ్చాయి? ఏది ముఖ్యం ఆదర్శమా? జీవితమా? ఇప్పటి వరకూ బాధలు. ఇక మీద తన ఆశయాలకు బలి కారాదు తనవాళ్ళెవరూ? దృఢ నిశ్చయం చేసుకున్నారు మాష్టారు మనస్సులో.

తాను విద్యార్థుల నుండి తీసికొన్న కాగితాలు పరీక్షించి, వాటిమీద ప్రశ్న సంఖ్య వేసి, వణికే చేతులతో, రఘు టేబిలు మీద ఎవరూ చూడకుండా వుంచారు మాష్టారు.

నివ్వెరపోయి, కాంతిలేని కళ్ళతో మాష్టార్ని చూశాడ రఘు

ద్వారం దగ్గర ఏదో అలికిడి. ఫ్లయింగ్ స్క్వాడ్ ఉద్యోగులు యమభటుల వలె.... మెరుపులా వాళ్ళ చూపు రఘు మీద పడింది.

రఘు కొయ్యబారిపోయాడు.

"హౌ డేరింగ్! ఏం చేస్తున్నారు మాష్టారూ, ఎదురుగ్గా కాపీ చేస్తుంటే?

తక్షణం రిపోర్టు వ్రాయండి. హి డిజర్వ్స టు బి డిబార్డ్ ఫర్ త్రీ ఇయర్స.... నో మెర్సి...."

"ఆ అబ్బాయి మాష్టారి కొడుకు సార్

మురళి ముఖంలో ఆపినా దాగని పైశాచిక సంతోషం.

కళ్ళముందు భూమి గిర్రున తిరిగింది!

మాష్టారు కుప్పగా కూలిపోయారు!

"లెట్ దేర్ బి ఆల్టర్నేటివ్ అరేంజ్మెంట్!"

ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్దయగా మాష్టారి జీవితం మించి, సాగిపోయింది.

జేబులోని గైడ్లోని కటింగ్స్ తీసి, టేబిల్ మీద బాహాటంగానే వుంచి; విజయ గర్వంతో నలుదిక్కులా చూశాడు మురళి!!! ★